ప్రచురణార్థమైన

భారత దేశ సర్వోన్నత న్యాయస్థానము
క్రిమినల్ అప్పీలేట్ అధికార పరిధి

**క్రిమినల్ అప్పీల్ సంఖ్య-716/2018**

(స్పెషల్ లీవ్ పిటిషన్ (క్రిమినల్)నెం.1130/2018)

ఎంఎస్.ఎక్స్ ... అప్పీలుదారు

వెర్సెస్

తెలంగాణ రాష్ట్రము మరియు ఇంకొకరు ... ప్రతివాదులు.

తీర్పు

డా.డి. వై.చంద్రచూడ్, న్యాయమూర్తి.

1. దాఖలు అనుమతించబడినది.

2. రెండవ ప్రతివాదికి 17 నవంబర్ ,2017 లో ఏక సభ్య ధర్మాసనము , ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రముల నందలి ఉన్నత న్యాయస్థానము , హైదరాబాదుచే బెయిల్ అనుమతించబడినది. ప్రస్తుత అప్పీలు ఈ ఉత్తర్వు కారణముగా దాఖలు చేసిరి.

3. రెండవ ప్రతివాది(నిందితుడు) ముంబాయి కి చెందిన చలన చిత్ర నిర్మాత. తేది.10-01-2017లో ఫిర్యాది దాఖలు చేసిన ఫిర్యాదులో , ఆమె చలన చిత్రములలో నటనకు శిక్షణ అందించు ఒక సంస్థలో జూన్ 2014లో చేరినట్లు , ఆమె బాడుగకు ముంబాయిలోని ఒక అపార్టుమెంటులో నివసించినట్లునూ పేర్కొనెను. ఆమె నిందితుని మేనకోడలు తో పరిచయము పొందినట్లు ఆమె డిసెంబర్ 2014 లో వివాహము చేసుకొన్నట్లు ఫిర్యాది పేర్కొనినారు. ఆమె తన స్నేహితురాలి ఇంటికి వెళ్ళు కాలంలో, ఒక హింది చలన చిత్రము నిర్మించుచున్న ,నిందితునితో, ఫిర్యాదికి పరిచయము ఏర్పడినది. జూలై,2015 లో ఫిర్యాది ఇంటికి తనను తాను ఆహ్వానించుకొనినట్లు నిందితుడిపై ఆరోపణ. నిందితుడు మరియు ఫిర్యాదిలు వైన్ తీసుకున్నారు , కొన్ని గుటకలు తరువాత తనకు మత్తుగా అనిపించినట్లు ,ఆమె

మీద బలవంతముగా పడినట్లు ఫిర్యాది యొక్క ఆరోపణ. ఆమె స్పృహలోనికి వచ్చిన తరువాత , నిందితుడు తనను బలాత్కారము చేసినట్లు , గుర్తించినది. నిందితుడు ఆమె అపార్టుమెంట్ నుండి వెళ్ళిపోయినాడు, ఆమె అతనితో మాట్లాడినప్పుడు , ఆమె నగ్న ఫోటోలు మరియు అతనికి చీకటి ప్రపంచముతో సంబంధము ఉన్నట్లు ఆమెను బెదిరించినట్లు ఆరోపించబడినది. నిందితుడు ఆమె తనతో సంబంధముకొనసాగించాలని, తాను ఆమె ఇంటికి రాత్రి వేళలలో వస్తానని , అతనితో లై ంగిక సంబంధము కొరకు ఆమె ఇష్టానికి వ్యతిరేకముగా బలవంతం చేశాడని , ఫిర్యాది ఆరోపించెను. 12 సెప్టెంబర్ 2015 నాడు ఆమెను హైదరాబాదులో కలవాల్సిందని , అక్కడ తాను ఒక చలన చిత్రము షూటింగ్ చేస్తున్నట్లు , ఆహ్వానించినట్లు ఆరోపించబడినది. ఒక హోటల్ లో ఫిర్యాది నిందితునితో కల్సి ఉన్నప్పుడూ, ఆమెను మానభంగము చేసినట్లు అతనిపై ఆరోపణ. తాను ఆ మానభంగము చేసినప్పుడు , అక్టోబర్ 12 2015న ఆమె హైదరాబాదుకువచ్చినట్లు , అతనితో కల్సి ఉన్నట్లు ఆమె ఆరోపణ. ఆమె మానసిక వత్తిడితో భాధపడుతున్నట్లు , ఆత్మహత్యకు ప్రయత్నించినట్లు ,ఫిర్యాది పేర్కొనెను. నిందితుడు , తనకు అసత్య పెళ్లి వాగ్దానాలు చేస్తున్నాడని , తనను అనుచితముగాఉపయోగించుకుంటూ ఉన్నాడని ఫిర్యాది ఆరోపించినారు. 10 జనవరి 2017 తేదిన ,స్టేషన్ ఆఫీసర్ , పోలీస్ స్టేషన్ , హయత్ నగర్ హైదరాబాద్ సమక్షములో ఫిర్యాదు చేయబడినది.

4. దర్యాప్తు తరువాత ,6వ తేది మార్చి 2018లో శిక్షాస్మృతి సెక్షన్ 376 ,342,493,506 మరియు 354(సి) ప్రకారము శిక్షింపదగిన,నేరముల పై చార్జిషీట్ సమర్పించబడినది.

5. తేది. 30-01-2017 నాటి తన ఉత్తర్వుల ద్వారా నాల్గవ అదనపు మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి, హైదరాబాదుచే నిందితుడు ముందస్తు బెయిలు మంజూరు చేయబడినాడు. నిందితుడు అట్టి బెయిలును 8 నెలల పాటు ఉపయోగించుకున్నాడు. కాని , సదరు ముందస్తు బెయిలు ఉత్తర్వు ప్రధానముగానిందితుడు తాను 2జి స్పెక్ట్రమ్ కేసు (సిసి.నెం.1/2011) నందు కూడా నిందితుడుగా ఉన్నట్లు తెలియపరచ లేదని కారణము చేత సెషన్స్ జడ్జి వారి చేత రద్దు చేయబడినది. సదరు రద్దు చేయబడిన ఉత్తర్వును తేది. 05-09-2017న హైకోర్టు మరియు 22-09-2017నాడు ఈ కోర్టుచే దృవపరచడమైనది అయితే క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ 1973 నందలి సెక్షన్ 439 క్రింద వచ్చిన అప్లికేషనుతో వ్యవహరించునపుడు కోర్టు ముందస్తు బెయిలు రద్దు చేయనప్పుడు చేయబడిన అబ్ సర్ వేషన్స్ చేత ప్రభావితము కాకూడదని వివరణ కూడా ఇవ్వబడినది. అంతట నిందితుడు హయత్ నగర్ పోలీస్ స్టేషనులో భారతీయ శిక్షస్మృతి సెక్షన్ 376 , 342,493, 506 మరియు 354 (సి) క్రింద నమోదు

బడిన క్రిమినల్ నెం. 33/2017లో బెయిలు మంజూరు చేయవలసినదిగా క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ సెక్షన్ 439 క్రింద అప్లికేషన్ ను దాఖలు చేసెను.

6. బెయిల్ మంజూరు కొరకు , దరఖాస్తును హై కోర్టు స్వీకరించినది మరియు మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ తృప్తి మేరకు వ్యక్తిగత హామీగా రూ.50 ,000లు బాండు , అదే విలువతో ఒక్కక్కటి చొప్పున రెండు హామీలతో కలసి ,అమలుపరచిన మీదట, నిందితుని విడుదలకు ఆదేశము ఇవ్వబడినది. ట్రయిల్ కోర్టు యొక్క అనుమతి లేకుండా , నిందితుడు దేశము విడిచి పోరాదని ఆదేశించబడెను. దరఖాస్తు స్వీకరించుటలో, హైకోర్టు ఈ క్రింది పరిస్థితులపై ఆధారపడినది :

(i) నిందితుడు సుమారు ఎనిమిది నెలలు కాలముగా ముందస్తు బెయిల్ మీద ఉండెను,ఆ సందర్భములో అక్రమప్రవర్తన గూర్చి ఆరోపణ లేదు.

(ii) నిందితుడు 2 జిస్పెక్ట్రమ్కేసులో తన భాగసామ్యము విషయము వెల్లడించలేదను కారణము మీదనే ముందస్తు బెయిల్ రద్దు చేయబడినది.

(iii) దర్యాప్తు సమయములో అన్నీ సాక్ష్యాధారాలను పరీక్షించుట జరిగినదిమరియు అతని ఆధీనము నుండి స్వాధీనము చేసుకొన్న సెల్ ఫోన్ , ఫోరెన్సిక్ లేబరేటరీకి పంపబడినది , దాని నివేదిక రావాల్సిఉన్నది.

(iv) 2 జి స్పెక్ట్రమ్ కేసు విచారణ పెండింగులో ఉండగా నిందితుడు రెగ్యులర్ బెయిల్ అనుమతింపబడినాడు, మరియు బెయిల్ ఇవ్వబడిన , షరతుల ఉల్లంఘన గురించి ఆరోపణ లేదు. ఈ మధ్య కాలంలో కోర్టు అనుమతి మీద నిందితుడు విదేశీ ప్రయాణం చేసినాడు.

(v) నిందితుడు వ్యాధులతో బాధపడుతున్నాడు.

(vi) జూలై 2015మరియు జనవరి 2016 మధ్యలో ఆరోపించబడిన నేరములు జరిగినప్పటికి, 10 జనవరి,2017లో మాత్రమే ఫిర్యాదు చేయబడినది.

(vii) ఫిర్యాది ఒక వయోజను లైనందున, ఆమె చర్యలు ఆమెకు తెలిసే ఉన్నవి ,మరియు

(viii) ఆమెను వివాహం చేసుకుంటానని నిందితుడు వాగ్దానమచేసెనను నది విచారణకు చెందిన విషయము, మరియు విచారణ సమయలో మాత్రమే మోసపూరితంగా ఆమె అంగీకారముపొందినడా అను విషయము నిరూపించడును;

7. అప్పీలుదారు తరపున హాజరైన ఎమ్.ఎస్.కరుణానుండి ప్రాజ్ఞ న్యాయవాది వాదన ఏ మనగా;

i) ఫిర్యాదులోని ఆరోపణలు ,ప్రాబల్యస్థితిలో ఉన్న వ్యక్తి చేసిన అత్యాచారానికి ముడిపడుట వలన తీవ్రమైన స్వభావము కల్గినవి.

ii) ఎవరైతే నటి కావాలని ఆశ పడుతున్నారో, అటువంటి ఫిర్యాదితో పోల్చితేనిందితుడు,ఒక సినిమా నిర్మాతగా అధికారమును చెలాయిస్తున్నాడు.

iii) జనవరి 2016 మరియు జనవరి 2017 ఫిర్యాదు దాఖలు చేయుట మధ్య కాలం గతించిపోవుటను (ఫిర్యాది యొక్క ఆరోపణ జూలై 2015 మరియు జనవరి 2016 మధ్య ఆమె అత్యాచారము చేయబడినట్లు ఉన్నది). నిందితుని ప్రవర్తన తానుమూడు పర్యాయములు ఆత్మహత్యకు ప్రయత్నించినట్లు ఆమె వివరణ సందర్భములోనిదిగా భావింపవలయును.

iv) న్యూఢిల్లీలో తాను కారు నడుపుతుండగా,ఆమె దారిని కావాలని ఒక ఆటో అడ్డగించిందని, మరియు కారును కొట్టిందని ,దానితో పాటు ఆమెకారును వేరొక కారు వెంబడించిందని ,22 నవంబర్ 2017 లో ఫిర్యాదిచే ప్రథమ సమాచార నివేదిక(ఎఫ్.ఐ.ఆర్.) దాఖలు జరిగినది. దానికి తోడుగా ఫిర్యాదు వెనుకకు తీసుకొవాలని మరియు రూ.5 కోట్లు చెల్లింపు ఒప్పందం పై వివాదము పరిష్కారము కొరకు ఫిర్యాది పై ఒత్తిడి చేస్తేప్రయత్నము జరిగినది.

v) చార్జీషీట్ దాఖలైనప్పటికి,దర్యాప్తు ఇంకా అసంపూర్తిగా ఉన్నది. తనకు చెందని,మరియు తన కూతురికి చెందిన సెల్ ఫోన్ దాఖలు చేసి నిందితుడు ,దర్యాప్తును తప్పుదారి పట్టించు ప్రయత్నము చేసినాడు.

8. ఇది పెళ్లి వాగ్దానాన్ని భంగము చేసే కేసు కాదని , ఫిర్యాది తరపున హాజరైన లెర్నడ్ లాయర్ పేర్కొనినారు.

9. వేరొక ప్రక్క ,నిందితుని తరపున హాజరైన ప్రాజ్ఞ సీనియర్ న్యాయవాదులు మిష్టర్ ముకుల్ రోహతగి మరియు సిద్దార్థ లూద్ర వాదన ఏ మనగా :

i) 17 నవంబర్2017 నిందితునకు బెయిల్ మంజూరైనది. 23 డిసెంబర్ 2017 నప్రత్యేక లీవ్ పిటిషన్ దాఖలైనది మరియు మార్చి 2018న లిస్టులో వచ్చువరకు ఈ కోర్టు రిజిస్ట్రీ యొక్క అభ్యంతరములలో ఉన్నది. ఏదో విధముగా జరిగిన సంఘటన కేసుగా స్థాపించుటకు,బెయిల్ మంజూరైన నాలుగురోజులు తరువాత,22 నవంబర్ 2017న రెండవ ప్రథమ సమాచార నివేదిక దాఖలైనది. బెయిల్మంజూరుకు ముందు గాని, బెయిల్మంజూరైన తరువాతనిందితుని ప్రవర్తనను ప్రతిబింబించునదిఏమి లేదు.

ii) నిందితుడురెగ్యులర్బెయిల్ మంజూరుకు ముందు కూడా సుమారు ఎనిమిది నెలలు ముందస్తూ బెయిల్ ఉత్తర్వు యొక్క ప్రయోజనము పొందియున్నాడు మరియు అది రద్దు చేయబడిన ఏకైక కారణము కూడా 2జి స్పెక్ట్రమ్ కేసు నందు అభియోగము గురించివెల్లడించకపోవుటే.(అది నేరారోపణల నుండి విడుదల తో ముగిసినది.

iii) ముందస్తు బెయిల్ రద్దు ఉత్తర్వు తరువాత ,నిందితుడు 58 దినములుపోలీసు మరియు జ్యుడీషియల్ నిర్భంధములో గడిపినారు. మరియు అన్ని విధములుగా దర్యాప్తుకు సహకరించెను

iv) మానభంగము ఆరోపణలు వ్యవధి, జూలై 2015 నుండి జనవరి 2017మధ్యకాలము,ముంబాయి మరియు హైదరాబాద్ రెండింటిలో కలసి ఫిర్యాది కేసు ప్రకారము, ఆమె స్వచ్చందముగా నిందితుని సినిమా షూటింగ్ సందర్భములో హైదరాబాదులో అతనితో కలసిరెండు సందర్భములలో హోటల్ లో బస చేసినది , వాటికి టికెట్లు నిందితునిచే ఏర్పాటు చేయబడినవి. ఫిర్యాది మరియునిందితుని మధ్యఉన్నసంబంధముపరస్పర అంగీకారముతో కూడినదైయున్నది. వారి మధ్య ఉన్నఆఖరి కలయికపిదవ సుమారు ఒక సంవత్సరముతర్వాత ఫిర్యాదు దాఖలుచేయుట , అన్నది తరువాతవచ్చినఆలోచనగా తోచుచున్నది.

v) ఫిర్యాది చికిత్స పొందుచున్న కారణము వలన ,ఒక సంవత్సరము తరువాత ఫిర్యాదు దాఖలు చేసినదన్నసంజాయిషి మరియు ఆత్మహత్యకుప్రయతించిన దానికి ఎట్టి వాస్తవాధారము లేదు మరియు ఎటువంటి మెడికల్ రికార్డు సమర్పించలేదు.

vi)   నిందితుడు,ఫిర్యాదిని వివాహము చేసుకొనుటకు చేసిన వాగ్దానమును భంగపర్చినట్లు ఫిర్యాదునందలి కేసును ,ఈ విచారణలో దాఖలు చేసిన రిజాయిండరులోను , ఈ కోర్టు ముందు , వాదనల సమయంలోనూ,ఫిర్యాదును అట్టివదులుకొను గోరెను.

vii)   బెయిల్ రద్దుచేయుట కొరకు ,అసాధ్యమగు పరిస్థితులు ,తప్పనిసరిగా,అవిబెయిల్ షరతుల ఉల్లంఘన కారణముపై నిందితుడు స్వేచ్ఛకు అర్హుడు కాదని నిర్ణయించు స్వభావము కల్గి ఉండిగాని , లేక , నిందితుని స్వేచ్ఛ దుర్వినియోగము పై ప్రభావము చూపునట్టి అసాధ్య ప్రవర్తన కారణమై గాని ఉండవలెను. అటువంటి కేసునిందితునికివ్యతిరేకముగా ఏదీ లేదు.

10. విచారణ జరుగు సమయములో ప్రాజ్ఞ న్యాయవాది ఫిర్యాది తరపున హాజరౌతుకోర్టు సమక్షములో ఏ మని ఆరోపించారనగా , హైకోర్టు ఉత్తర్వును వ్యతిరేకించుచూ సమర్పించిన వాదనలు , రెండు కారణములతో కూడియున్నవిఅవి ఏమనగా :

i)   సెక్షన్ 439 క్రింద ముద్దాయికి హైకోర్టు బెయిల్ మంజూరు చేయుట న్యాయబద్ధమైనదేనా?

ii)   హైకోర్టు మంజూరు చేసిన బెయిలును రద్దు చేయుటకుఅధికార మిచ్చు అసాధ్యమైన పరిస్థితులు ఏమైనాఉన్నవా?

సెక్షన్ 439 క్రింద బెయిల్ మంజూరు కు సంబంధించిన సూత్రములు చక్కగా పరిష్కరించబడియుండగా, రికార్డు పరిపూర్తి కొరకు, మనము గుర్తించవల్సినది, అప్పీలుదారు తరపున, ఈ కోర్టు యొక్క కన్వర్ సింగ్ వర్సెస్ రాజస్థాన్ రాష్ట్రము (2012 (12) ఎస్.సి.సి. 180),నీరు యాదవ్ వర్సెస్ యు.పి.రాష్ట్రము (2016 (15) ఎస్.సి.సి. 422)మరియు బిహార్ రాష్ట్రం మరియు రాజ్బల్లవ్ ప్రసాద్(2017 (2) ఎస్.సి.సి. 178) అను తీర్పులపై ఆధారపడిరి. కన్వర్ సింగ్ కేసులో ఇద్దరుప్రాజ్ఞ న్యాయమూర్తుల ధర్మాసనము ఈ ప్రకారంగా తీర్మానించినది :

> '' బెయిల్ కు సంబంధించి , కోడ్ నందలి సెక్షన్ 439 ,హైకోర్టుకు, మరియు సెషన్స్ కోర్టుకు విస్తృతమైన అధికారములను ప్రసాదించినది. కానీ , బెయిల్ మంజూరు చేయునప్పుడు, హై కోర్టు మరియు సెషన్స్ కోర్టులు , ఇతర కోర్టుల వలెనే అదే విధానమునునుసరించిమార్గదర్శకముచేయబడుచున్నవి. అనగా ,నేరము యొక్క తీవ్రత మరియు సాక్ష్యముల స్వభావము,2నిందితుని గుణము, స్థితి మరియు స్థోమత చట్టము నుండి నిందితుడు పారిపోవుస్థితి మరియు నేరము తిరిగి చేయుట , తాను సాక్ష్యులను తిరగతీయు అవకాశము మరియు న్యాయ ప్రక్రియకుఅవరోధము

కలుగచేయుట మరియు అటువంటి ఇతర అంశములను పరిగణలోనికి తీసుకోనవల్సి ఉండును. ప్రతి ఒక్క క్రిమినల్ కేసు తనదైన విచిత్ర వాస్తవ రంగముకల్గి ఉండును. అందుచేత , ఒక ప్రత్యేక కేసులో కొన్ని అంశములు విలక్షణముగా ఉన్నప్పుడు , కోర్టు పరిగణనలోనికి తీసుకొనవల్సిఉండును. నీరుయాదవ్ కేసులో అవే సూత్రములను అన్వయించుటకుఈ కోర్టు నిర్ణయించినది:

"బెయిల్ మంజూరు దరఖాస్తును పరిశీలించుచునప్పుడు ఇది ఒక చక్కగా పరిష్కరించబడిన న్యాయసూత్రము , కాబట్టి , కొన్ని వాస్తవములను విచారణలోనికి తీసుకొనుట, కోర్టు యొక్క కర్తవ్యముప్రాధమికంగా అవి (i) నేరారోపణ స్వభావము మరియు నిర్ణయ కేసులలో , శిక్షయొక్కతీవ్రత మరియు బలపర్చు సాక్ష్యము యొక్క స్వభావము.(ii) ముద్దాయి సాక్ష్యులను తిరుగతీయుననుసమంజసమైన అనుమానముమరియుఫిర్యాది. బెదిరించునెమో అనెడి సహేతుక అనుమానము (iii)కోర్టు చూడగానే నేరారోపణ బలపర్చుటలో సంతృప్తి చెందుట ".

**రాజ్ బల్లవ్ ప్రసాద్** తీర్పులో నొక్కి చెప్పునది , ఏమనగా , వ్యక్తి స్వాతంత్ర్యము ముఖ్యమైన విషయమని చెప్పబడిననూ,నేర సరియైనన్యాయపాలనలో , ప్రజా ప్రయోజనము కూడాఅంతే సమాన ప్రాముఖ్యత కలిగినది:

"...నేరారోపణ చేయబడిన వ్యక్తుల బెయిల్ దరఖాస్తులు పరిశీలించినప్పుడు , నిస్సందేహముగా కోర్టులు ఉదార ధృక్పధమును అవలంబించాల్సి ఉండును. ఏమైనప్పటికి , ఇవ్వబడిన కేసులో బెయిల్ పై విడుదలైన నిందితుడు న్యాయమైన విచారణకు అవరోధము కల్గించు అవకాశం ఉన్నట్లు కనిపించినట్లైతే, ఒక వైపు నిందితుని స్వేచ్చ , మరొక వైపు న్యాయమైన విచారణ కొరకు సంఘము యొక్క హితము వాటినిసమతూకము చేయు కార్యభారము చేపట్టినప్పుడు , ఈ ప్రజా ప్రయోజనము నిందితుని స్వంత ప్రయోజనమును అధిగమించును. న్యాయస్థానములో ,సాక్ష్యులు సరిగా వాంగ్మూలము ఇవ్వలేనప్పుడు అవి శిక్షను తక్కువ స్థాయికి దించును. మరియు చాలా సందర్భములలో కరడు గట్టిన నేరస్తులు కూడా శిక్షను తప్పించుకోనెదరు. అది నేరనీతి ధర్మనీతి అందచేయు వ్యవస్థపై ప్రజల నమ్మకాన్ని కదిలించి వేయును. అందువలన విస్తృత ప్రజల సేవార్ధాము నేరనీతి అందచేయు వ్యవస్థ ,సమర్ధవంతముగా, సున్నితంగా న్యాయమైన రీతిలో పనిచేయుటను స్థిరపరచుటకు ,అట్టి పరిస్థితులలో , వాటికి మిక్కిలిప్రాముఖ్యత తప్పక ఇవ్వవలెను. "

**11.** ఈ కోర్టు ఒకే రీతి రేఖాలో ఉన్న పూర్వపు దృష్టాంతము రీత్యా, ప్రారంభదశలో బెయిల్ ఇవ్వజాలని కేసులో బెయిల్ తిరస్కారము మరియు మంజూరైన తరువాత బెయిల్ రద్దుల మధ్య గల ప్రత్యేకతలను , ఉద్ఘాటించినది. ప్రత్యేకతలను ఉదహరించుచూ , ఈ కోర్టు యొక్క ద్విసభ్య ధర్మాసనము నందలి ఇద్దరు ప్రాజ్ఞ న్యాయమూర్తులు ,**డోలాత్రమ్ వర్సెస్ హర్యానా రాష్ట్రము** ((1995) 1 ఎస్.సి.సి.349)కేసులో గమనించినది ఏమనగా:

> " బెయిల్ ఇవ్వజలని కేసులో తోలిదశలో బెయిల్ తిరస్కారము మరియు అట్లు మంజూరైన బెయిల్ రద్దు చేయుట వంటి వాటిని పరిగణించుట వేరు వేరు పద్ధతిలో వ్యవహరించవల్సి యుండును. ముందుగా మంజూరైన బెయిల్ రద్దు చేయుటకు,సమంజసమేనని సమాధాన పరచు అత్యధికమైన పరిస్థితులు అత్యవసరము.సాధారణముగా మా ట్లాడుకోవాలంటే విస్తృతమైన (ఉదాహరణపూర్వకమైనవి గానిసమగ్రమైనవి కావు )న్యాయపాలనక్రమములో జోక్యము లేకజోక్యమునకు యత్నము న్యాయపాలన క్రమములో తప్పించుకొను ప్రయత్నము, నిందితునికి మంజూరైన సడలింపుల పట్లదుర్వినియోగము వంటివిముందుగానే మంజూరైన బెయిల్ రద్దు చేయుటకు విస్తృతమైన కారణములుగా చెప్పవచ్చును. నిందితుడు పరారౌటకు గల అవకాశమునకు చెందిన, కోర్టు సంతృప్తి మేరకు రికార్డులో సమర్పించిన సాక్ష్యాధారములపై బెయిల్ రద్దు చేయుటకు, వేరొక సరియైనకారణము. ఏది ఏమైనప్పటికి బెయిల్ సడలింపుల స్వేచ్చను నిందితునకు విచారణ జరుగు కాలములో అనుమతించుటలో న్యాయమైన విచారణ ఎక్కువ కాలము సహకరించదను విషయమును , ఏ విధమైన సంభవమగు పరిస్థితులు ఉన్నావను సంగతిని దానిని పరిశీలించకుండా , ఒక సారి మంజూరైన బెయిలును యాంత్రికముగా రద్దు చేయరాదు."

**సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్, హైదరాబాద్ మరియు సుబ్రమణి గోపాలకృష్ణన్**((2011)5ఎస్.సి.సి 296)తీర్పులో ఇంకొక ద్విసభ్య ధర్మాసనము ,జరిగినదని, మరియు ఈ మధ్యనే **దాతారం సింగ్ మరియు ఉత్తరప్రదేశ్ రాష్ట్రము లో కూడా(**2018 (2) స్కేలు 285**)**ఈసూత్రములను పునరుద్ఘాటించుట:

> " బెయిల్ రద్దునకు మరియు బెయిల్ మంజూరు ఉత్తర్వు పై అప్పీలుకు మధ్య కొలమానములలో తేడా ఉన్నదను విషయము గుర్తించవలెను. ఇంతకు ముందే మంజూరైన బెయిల్ రద్దు కొరకు ఉత్తర్వులు మంజూరు చేయుటకుఎక్కువ బలమైన

మరియు అసాధారణ పరిస్థితులు అవసరము. న్యాయపాలనలో జోక్యము లేక జోక్యమునకు ప్రయత్నము చేయుట న్యాయపాలన క్రమములో తప్పిం చుకొను లేక తప్పించుకొను ప్రయత్నము , చేయుట నిందితునకు మంజూరైన సౌలభ్యములను ఏ విధమైన దుర్వినియోగము చేసిన పరిస్థితులు సాధారణముగా చెప్పవలెనంటే ఇవే బెయిల్ రద్దు చేయుటకుకారణములు. ఇవి మాత్రమే కొన్ని ఉదాహరణ పూర్వకమైన ఆధారములు. రికార్డులో గల సాక్ష్యాధారములు పరిశీలించినపుడు ముద్దాయి తప్పించుకొనే అవకాశము ఉందని కోర్టు నమ్మినపుడు బెయిలు రద్దుకు అది సకారణమగును, మరోలా చెప్పాలంటే ,నిందితునకు బెయిల్మంజూరు స్వేచ్ఛను అనుభవించు విచారణ కాలములో ఎక్కువ సమయము కొనసాగించుట అనుమతించుటలో సరియైన న్యాయవిచారణకు అనుకూలము కాదనుటకు ఎట్టి పరిస్థితులున్నవనుటను పరిశీలించకుండా , ఒక పర్యాయము మంజూరైన బెయిలునుయాంత్రికముగారద్దు చేయరాదు. ”

12. ప్రత్యర్థి వాదనలు పరిగణించినక్రమములోఈ దశలో మేము , ఆరోపణల విశిష్టతలలోనికి వెళ్లుటకు సుముఖముగా లేము. కోర్టు సమక్షములో అప్పీలు కొంత వరకు వాదింపబడినందున , వివరణగా,అతి జాగ్రత్తగా మేము మా కారణములను తెలియ పర్చుచున్నాము. సెక్షన్ 439 క్రింద మంజూరైన హైకోర్టు యొక్క బెయిల్ ఉత్తర్వులుకు వ్యతిరేకంగా తలెత్తిన అంశములపై మా పరిశీలనలు పరిమితములు. ప్రాజ్ఞ న్యాయవాది వాదన వినిన పిమ్మట , ప్రస్తుత కేసులో హైకోర్టు యొక్క ప్రత్యేక వివేచనాధికారమునుతప్పు పట్టలేమని తుది తీర్మానమునకు వచ్చితిమిఫిర్యాది యొక్క కేసు ఏమనగా ( ఫిర్యాదులో ఆమె వర్ణించినట్లు)“ఆమెను వివాహము చేసుకొనుటకు నిందితుడు అసత్య వాగ్దానములు చేయుచున్నాడు ” అని మనము ముందుగా గుర్తించాలి. తేది. 06-03-2018న సమర్పించిన చార్జిషీటులో పునరుద్ఘాటించబడినది. ఈ దశలో మనము గుర్తించవలసిన అగత్యము ఏమనగా , ఫిర్యాది యొక్క కేసు ప్రకారం , కూడా ఫిర్యాదికి , నిందితునకు మధ్య జూలై 2015 మరియు జనవరి 2016 మధ్య కాలములో, దాదాపు ఆరునెలల పైబడిన కాలములో సన్నిహిత సంబంధము ఉన్నది. ఫిర్యాది యొక్క ఫిర్యాదు ప్రకారంగా కూడా , ఆమె , రెండు సందర్భాలలో నిందితుని కల్సుకున్నది , అతనితో కలసివున్నది. ముంబాయి నుండి ఆమె టికెట్ల ఖర్చు కూడా నిందితునిదే గడచిన దాదాపు సంవత్సరానికి , జనవరి 2017లో ఫిర్యాదు దాఖలు చేయబడినది. ఇట్టి పరిస్థితిని హైకోర్టు గుర్తించుట జరిగినది. ఫిర్యాదికి మరియు నిందితునను మధ్య అంగీకారముతో కూడిన సంబంధము కలదని ప్రతివాదకి అనుకూలముగా ,

ఈ పరిస్థితులు బలపర్చుచున్నవి. ఆమె యొక్క ఫిర్యాదు మరియు చార్జిషీటు రెండి ంటిలోను, నిందితుడు ఫిర్యాదిని వివాహమాడుటకు అసత్య వాగ్ధానము చేసినట్లు అభియోగము మోపబడినది. ఏది ఏమైనప్పటికి, రీజాయిండర్ సందర్భములో , ఈ ధోరణిని , ఫిర్యాది గణనీయముగాపలుచన చేసినది,ఫిర్యాదు చేసినది ఏమనగా :

> ప్రతి దశలోను వాది – గౌరవనీయ కోర్టు సమక్షమున వాదనలలో కూడా వ్యక్తము చేసినది ఏమనగా ,వివాహము చేసికొందుననెడి వాగ్ధానము కేసు యొక్క వాస్తవములు మరియు పరిస్థితుల గూర్చి తేటతెల్ల పరిచే పూర్తి వివరణ."

వివరణ విను క్రమములో వివాహ వాగ్ధాన భంగముగూర్చిన కేసు ఇది కాదని, ఫిర్యాది వైపు హాజరైన ప్రాజ్ఞ న్యాయవాది వాదన వినిపించిరి.

13. మందస్తు బెయిలు ఉత్తర్వు యొక్క ప్రయోజనమును నిందితుడు కల్గివున్నాడు. 2జి స్పెక్ట్రమ్ కేసులో ఆయన పై విచారణ పిండింగులో ఉన్న దానినివెల్లడించలేదను కారణము మీద ముఖ్యముగా మంజూరైన ముందస్తు బెయిలు రద్దయినది. విచారణ వినుక్రమములో , అటువంటి విచారణలో నిర్ధోషిగాతీర్పు వెలువడిన విషయము కోర్టుకు తెలియ చేయబడినది. ప్రస్తుత కేసులో 17 నవంబరు 2017న హైకోర్టుచే రెగ్యులర్ బెయిలు మంజూరైనది 22 నవంబర్ 2017న దాఖలైన ఎఫ్.ఐ.ఆర్. హైకోర్టుచే మంజూరు చేయబడిన బెయిలు రద్దు చేయుటకు ఆదేశించుఅసాధ్యమైనపరిస్థితులుగా , మేము దృష్టించబోము. రెండవ ఎఫ్.ఐ.ఆర్ బెయిలు ఉత్తర్వుకు నాలుగు రోజుల తరువాత , ఫిర్యాదు దాఖలు చేయుట , ఒక అసాధ్య సంఘటన ఆధారముగా కేవలం కేసును బలపరచే ప్రయత్నము. మరియు అది అస్పష్టతతోను , మరియు పూర్తి వివరములు లేకుండుట వలనను పరిగణలోనికి తీసికొనలేమునిందితుని తరపున హాజరైన ప్రాజ్ఞ న్యాయవాది వాదన సమర్పించినారు. ఇంకా ఎటువంటి పరిశీలనలు చేయుటకు మేము సుముఖులుగాలేము మరియు విషయాన్ని ఇంతటితో విడిచి పెడుతున్నాము. వీటిని మించి , అసాధ్య సంఘటన ఆధారముగా , సమాధాన పరచ గల కేసు నిర్మించబడినప్పుడు తప్ప ఒకసారి ముంజూరైన బెయిలు, రద్దు చేయరాదు అనునది పరిష్కరించబడిన న్యాయసూత్రము అనికోర్టు తప్పక మనసులో పెట్టుకోవలెను. ప్రస్తుత కేసులో అది జరగలేదని మేము గమనించితిమి.

14. పై కారణముల రీత్యా,బెయిలు దరఖాస్తుపై అనుకూలముగా ఉన్నత న్యాయస్థానముఉత్తర్వులుమంజూరుచేయుటలో తప్పు లేదని మేముతీర్మానించినాము మీదు మిక్కిలి

బెయిలును రద్దు చేయుటకుఅసాధారణ పరిస్థితులు లేవు తన స్వేచ్ఛను లేకుండా చేయుటను ఆదేశించుటకు నిందితుని ప్రవర్తనలోదోషమునుసూచించు ఎటువంటి సాక్ష్యము లేదు.

15. ఏదిఏమైనప్పటికీ, హైకోర్టు నిర్ణయించిన వ్యక్తిగత పూచీ బాండు పరిమాణము కేసు యొక్క వాస్తవములు మరియు పరిస్థితుల దృష్ట్యా, పెంచవల్సినదని, మేము అభిప్రాయ పడుచున్నాము మేము , ఆ ప్రకారంగా, వ్యక్తిగత పూచీ బాండు పరిమాణము రూ. 10 లక్షలకు పెంచుచూ ఆదేశించుచున్నాము నేటి నుండి, ఆదేశానుసారము రెండు వారములలోగా అమలు చేయవలెను , పైన పేర్కొన్న సవరణకు లోబడి , అప్పీలు పరిష్కరించబడినదిఐ.ఎ.లు ఏమైనా పెండింగులో ఉన్నచో అవి కూడా పరిష్కరింపబడినవి.

న్యాయమూర్తి

[ దీపక్ మిశ్రా ]

న్యాయమూర్తి

[ఎ.ఎమ్. ఖాన్ విల్కర్ ]

న్యాయమూర్తి

[ డా . డి.వై. చంద్ర చూడ్ ]

న్యూఢిల్లీ;
మే 17, 2018

**గమనిక** : స్థానిక భాషలో అనువదించబడిన తీర్పు , అతడు ఆమె యొక్క స్థానిక భాషలో అర్థం / చేసుకోవడానికి మాత్రమే పరిమితము. ఇది ఏ ఇతర ప్రయోజనాల కోసం ఉపయోగించరాదు . అనువదించిన స్థానిక భాషతీర్పు మూలమునకు ఆంగ్లమున గల తీర్పుప్రామాణికమైనది.